పరబ్రహ్మణేనమః.

వాక్యప్రశ్నసారము.

ఇది

శ్రీ బృందావనపట్టణ నివాసులైన

చల్లా నాగలింగశాస్త్రులవారి పుత్త్రుడగు

లక్ష్మీనృసింహశాస్త్రిచే

వ్రాయబడి

స్వకీయ

శ్రీ ఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపబడి, ప్రకటింపబడియె.

మచిలీపట్టణము.

ద్వితీయ ముద్రణము

దీనివెల 0—3—0

రిజిష్టర్డు కాపీరైటు. 1921 సం॥

ఓమ్ పరబ్రహ్మణే నమః.

వాక్యప్రశ్న సారమ్.

జ్యోతిష ప్రశ్న శాస్త్రమ్.

అగౌణిష్ట దేవతా ప్రార్థనమ్.

శ్లో॥ వందేవిశ్వేశ్వరం దేవం గణనాథం గజాననమ్ ।
ధ్యానేనయస్య ప్రత్యూహా విలయంయాంతిదూరతః ॥

తా॥ ధ్యానముచేయుట మాత్రముచేతనే సకల విఘ్నములను దొలగించువాఁడును, ప్రపంచమున కీశ్వరుఁడును, గణాధిపతియును, ప్రపంచమునకు సర్వమునకును నధిపతియును, ఏనుఁగుయొక్క ముఖముగలవాఁడును నగు విఘ్నేశ్వరునకు నమస్కారము జేసెదను.

శ్లో॥ ఆదిత్యప్రముఖాఃఖేటా స్తథామేషాదిరాశయః ।
లోకానాముపకర్తారః పాంతుమామిహసర్వదా ॥

తా॥ సూర్యుఁడు మొదలుగాఁగల గ్రహములును, మేషము మొదలగు రాసులును, లోకములకు మేలునుగలుగఁజేయునట్టి స్వభావముగలవగుటవలన నాకుసర్వకాలములయందు రక్షకులగుదురని తా॥

శ్లో॥ సప్తవింశతితారాణాం మశ్వాదీనాం పృథక్పృథక్ ।
పాదైశ్చతుర్భిర్గగనే శింశుమారం ప్రతిష్ఠితమ్ ॥

తా॥ నాలుగుపాదములుగల అశ్విన్యాది ౨౭నక్షత్రములకును ఆకాశమందు భగవంతునిచేత నివాసయోగ్యమగు. శింశుమారమను పేరుగల చక్రమొకటి నిర్మాపఁబడెనని తా॥

శ్లో॥ ప్రాక్ప్రాగ్గతోడుచక్రం తదష్టోత్తరశతాంఘ్రికం ।
ప్రత్యఙ్ముఖంచలత్యేవ మేరోర్నిత్యం ప్రదక్షిణమ్ ॥

తా॥ ఉడుచక్రము ప్రాగ్భాగమునందు నూటయెనిమిది పాదములప్రమాణముగలదై నిర్మాపఁబడినది, అదిపశ్చిమాభిముఖముగా మేరువు

షగ్వాశకునకుఁ బ్రదక్షిణాగ్రిమమునఁ దిరుగుచుండునని తా॥

శ్లో॥ జ్యోతిశ్శాస్త్రే వినిశ్చిత్య వశారికం ఫలమీరితమ్ । ఇష్టానిష్ట పరిజ్ఞానా దనిష్టస్య ప్రశాంతయే । ఇష్టసాధనసిద్ధ్యర్థ ముపాయోయం ప్రదర్శితః ॥

తా॥ జ్యోతిశ్శాస్త్రమును జక్కఁగ నాలోచించినయెడల శుభాశుభఫలములు జక్కఁగ దెలిసికొనవచ్చును, మనకుఁదెలియఁబడక రాఁ వచ్చునట్టి శుభాశుభములను దెలిసికొనుటకు భగవంతుఁడీశాస్త్రమును నిర్మించెనని తా॥

—:అథ పృచ్ఛకచింతాజ్ఞానమ్:—

శ్లో॥ ఆదౌచింతాపరిజ్ఞానం కృత్వాప్రశ్నం విచారయేత్ । వ్యోమ దృష్టి భవేజ్జీవ మూలంభూమ్యావలోకనే ॥ సమావలోకనేధాతుశ్చిం తాయాః లక్షణంస్మృతమ్ ॥

తా॥ ముందుగాపృచ్ఛకుఁడు ప్రశ్నయడిగేకాలమునందు ఆకాశమును చూచుచు ప్రశ్నయడిగెనేని జీవచింత, కిందచూచుచు నడిగితే మూలచింత, సమముగా జూచియడిగిన ధాతుచింతయని, తెలియవలెను.

అంగస్పర్శచింత.

శ్లో॥ శిరస్స్పర్శేజీవచింత పాదస్పర్శేతుమూలకం। నాభీస్పర్శేధాతు చింత విజ్ఞేయాస్సర్వదాబుధైః ॥ స్పర్శేవక్త్రలలాటానాం జీవచింతా శుభప్రదాః । హృగోదరకటిస్పర్శే ధాతుచింతాతు మధ్యమాః॥ గు హ్యూరు పృష్ఠభాగేచ అధమం మూలచింతనం॥ జానుజంఘపదేజీవ ధాతుమూలనిరూపణమ్॥

తా॥ పృచ్ఛకుఁడు హస్తముచే శిరస్సును స్పృశించి అడగినచో జీవచింత, పాదములు స్పృశించితే మూలచింత, నోరును ముఖమును స్పర్శజేసిన జీవచింత, ఇవి శుభమునిచ్చును. వక్షము, కడుపు, కటి

ప్రదేశము స్పర్శచేసినధాతుచింత అనుకూలము.గునులయి లేకొంతమధ్య ప్రదం॥గుహ్యమును తొడలను వెనుకభాగమునుస్పర్శించినమూలచింత కార్యభంగము, మోకాళ్లు, పిక్కలు, పాదములు స్పర్శించిన వరుసగా. జీవధాతు మూలచింతలు అని తెలియవలెను.

పృచ్ఛక దిక్చింత.

శ్లో॥ పూర్వాస్యాంధాతుచింతాస్యా జీవ దక్షిణత స్తథా। ఉత్తరస్యాంపశ్చిమాయాం మూలచింతావదేద్బుధః॥

తా॥ పృచ్ఛకుడు అడిగేదిక్కును అనుసరించి తూర్పుదిక్కునుంచి అడిగితే ధాతుచింత, దక్షిణపుదిక్కునుంచి అడిగితే జీవచింత, పశ్చిమోత్తర దిక్కులనుంచి అడిగితే మూలచింతలని చెప్పేది.

అక్షరప్రకారచింత.

శ్లో॥ ప్రశ్నాక్షరంద్విగుణితం ఏకేనచసమన్వితః। వహ్నిభిస్తుహరేద్భాగం శేషంచింతావినిర్దిశేత్ ॥ విషమాంకెజీవచింత సమేధాతుః ప్రకీర్తితాః। శూన్యేమూలంవిజానీ యాచ్చింతాలక్షణమీరితం॥

తా॥ ప్రశ్నాక్షరములను రెండింటగుణించి వకటి కల్పి మూడింట భాగించగా మిగిలినశేషం ౧ మిగిలితే జీవచింత, ౨ మిగిలితే ధాతుచింత, మూడుమిగిలితే మూలచింత అని తెలియవలెను.

ధాతుజీవాదిభేదః.

శ్లో॥ ప్రశ్నాక్షరంషడ్గుణితం అష్టభిశ్చతిమిశ్రితం। నవభిశ్చహరేద్భాగం శేషంతాత్కాలికోగ్రహః ॥ గ్రహణోపరివదేత్సమ్యగ్ధాతుమూలాదిలక్షణం। ఆదిత్యేనైవసిద్ధిస్యా త్సోమేసిద్ధిప్రజాయతే ॥ భౌమేతు మరణంప్రోక్తం గురుశుక్రబుధాశ్శుభాః। శనైశ్చరేనాస్తిసిద్ధిరాహుకేత్వో స్తథైవచ॥

తా॥ ప్రశ్నాక్షరములను ఆఱింటగుణించియెనిమిదికల్పి,తొమ్మిదింట భాగించగా శేషము ఆదిత్యాదిగ్రహములుగా క్రమముగా తెలిసి

గ్రహముల ననుసరించి ధాత్వాదిలక్షణములను గుర్తెరిగి సూర్యుడు అయితే కార్యము సిద్ధించదు, చంద్రుడు కార్యసిద్ధి, కుజుడు మృత్యువు, బుధ,గురు, శుక్రులు, శుభము. శని కార్యవిఘ్నము, రాహు కేతువులు కార్యభంగములు అని తెలిసేది.

కాలపరిమితిచింత.

శ్లో॥ ఆదిత్యేమాసమేకంతు సోమేతుర్వింశతిర్దినైః। భౌమేశతద్వయం ప్రోక్తం బుధేపక్షదినైః ఫలం॥ ఏకోనవింశతిర్జీవే భృగోర్వింశతి వాసరైః। శనైశ్చరేఏకవర్షం రాహుకేతోర్గ్రహపిస్మృతః॥

తా॥ కార్యనివర్తనమునకు పరిమితి కాలము, సూర్యుడు ఒకమాసము, చంద్రుడు యిరువైదినములు, కుజుడు ఆరు నెలలు, యిరువైనదినములు బుధుడు, యేనుదినములు గురుడు, పందొమ్మిదిరోజులు శుక్రుడు, యిరువైదినములు శని, రాహు కేతువులు, ఒక సంవత్సరము అని తెలిసేది.

ధాతుమూలాదిజ్ఞానం.

శ్లో॥ చంద్రగురుశుక్రేషు జీవచింతావినిర్దిశేత్। భౌమేబుధేత థాకేతౌ ధాతుచింతావదేద్బుధః। మందార్కరాహూణాం విజ్ఞేయామూల చింతామనీషిభిః॥

తా॥ అక్షరము ఉత్తరము పూర్వమువలెనే గణితముచేసి గ్రహములననుసరించి చింత తెలిసేది. చంద్ర శుక్ర గురువులు జీవచింత, కుజ బుధ కేతువులు ధాతుచింత, శనిరవిరాహువులు మూలచింత, అని తెలియవలెను.

గ్రహవర్ణములు.

శ్లో॥ రక్తవర్ణోథ వేత్సూర్యః శశిగౌరః ప్రకీర్తితాః। రక్తగౌరః కుజో జ్ఞేయః హరిశ్యామో బుధస్మృతః। గౌరవర్ణో గురుర్జ్ఞేయా శ్వేతవర్ణ భృగుస్మృతః॥ కృష్ణశ్శనైశ్చరోజ్ఞేయా వియద్వర్ణో విధుంతుదః। కేతు ధూమ్రవర్ణస్యా గ్రహవర్ణాస్మృతాబుధైః॥

తా॥ గ్రహముల యొక్క వర్ణములు రవి రక్తవర్ణము, చంద్రు
డు గౌరవర్ణము, కుజుడు రక్తగౌరవర్ణము, బుధుడు పచ్చని చల్పవ
ర్ణము, గురుడు గౌరవర్ణము, శుక్రుడు [illegible] వర్ణము, శని నల్లనివర్ణ
ము, రాహువు ఆకాశవర్ణము. కేతువు [illegible] వర్ణము అని తా॥

గ్రహ పుష్పములు.

శ్లో॥ [illegible] । [illegible]
రత్నయుతా [illegible] ॥ [illegible]
[illegible] గ్రహా
ధాయిర్వని [illegible] ॥

తా॥ [illegible] ము, గురుడు
రత్నహితబంగారము, [illegible] ము,
రాహువు [illegible] ము, కేతువు [illegible]

పుష్పములు.

శ్లో॥ [illegible] । [illegible]
[illegible] సూర్య ముఖ [illegible] । [illegible] సూర్య
కేతో పుష్ప [illegible] ॥

తా॥ చంద్రశుక్రుల పుష్పములు [illegible], బుధ [illegible]
గల [illegible] లు, గురుని [illegible], [illegible] లు, కుజు
వృక్షముయొక్క [illegible], రాహు [illegible], [illegible] పుష్పములు.

[illegible]

శ్లో॥ [illegible] భూమి [illegible] । [illegible]
ధసారీచ చంద్రరాహూ [illegible] ।

తా॥ శుక్రగురువులు ద్విపాదజాతి, కుజరవులు చతుష్పాదజా
తి, బుధశనులు పక్షిజాతి, చంద్రరాహులు సర్పా [illegible]
అని తెలియునది.

నష్టస్థానమ్.

శ్లో॥ చంద్రే భౌమేచ పౌర్వాచ్యాం జీవేశుక్రేచపశ్చిమే । ఉత్తరే సౌమ్యసూర్యాభ్యాం శనిరాహుశ్చదక్షిణే॥

తా॥ నష్టవస్తువును గుర్తెరుగు స్థానము చంద్రకుజులు అయితే తూర్పుదిక్కు, గురుశుక్రులు పశ్చిమదిక్కు, బుధరవులు వుత్తరదిక్కు, శని రాహులు దక్షిణదిక్కు, అని యెరుగునది.

వర్గోపరిచింతాజ్ఞానం.

శ్లో॥ అవర్గేఆత్మసంబంధా పరచింతా కవర్గతే। తథాచవర్గేస్యాత్తాత్మ నః టవర్గేపరమాతుశేత్ ॥ తవర్గేస్యాత్మనోసత్యాం పవర్గేపరజాస్మృతా। వద్యదే వయవర్గస్యాత్ శవర్గేస్యాత్మనఃపునః॥

తా॥ అ-చ-త-శ-వర్గములు యీవర్గాక్షరము మొదటి అయితే ఆత్మసంబంధప్రశ్న. క-ట-ప-య- వర్గములు ఇతరులయొక్క ప్రశ్న అని తెలిశేది.

వర్గోపరిజీవచింత.

శ్లో॥ అవర్గే ద్విపదాజ్ఞేయ కవర్గేచచతుష్పదా। చవర్గేపాదబహులా అపదాతుటవర్గకే॥ తథాతవర్గేవిజ్ఞేయా పవర్గేపాదసంకులా । చతుష్పదాయవర్గేతు శవర్గేద్విపదాస్మృతా ॥

తా॥ అ-శ-వర్గములు ద్విపాదచింత, క-య-వర్గముచతుష్పాదచింత, చ-ప-వర్గము బహుపాదచింత, ట-త-వర్గము పాదశూన్య జీవచింత.

శ్లో॥ దేవా అవర్గేవిజ్ఞేయా కవర్గేమనుజాస్తథా । చవర్గేదక్షిణోజ్ఞేయాటవర్గేతత్వదేవహి॥ నరాస్తవర్గేవిజ్ఞేయా పవర్గేఅసురాస్తథా। యవర్గేమనుజాశ్చైవ తథైవచవర్గకే ॥ అవర్గేబ్రాహ్మణాప్రోక్తా కవర్గేక్షత్రియాస్మృతః । విశ్వాశ్చవర్గేవిజ్ఞేయాటవర్గే శూద్రజాతయః॥ అంత్యాస్తవర్గేవిజ్ఞేయాపవర్గేతద్వదేవహి । శూద్రాయుష్యవిజ్ఞేయం శవర్గేవిశపతహి॥ స్త్రీణాంచింతాఅవర్గేస్యాతు కవర్గేపురుషామతః । నపుంసకస్సతో

ర్గస్యాత్తుటవర్గెతద్వ్యదేవహి॥ వర్గోపురుషోక్షేయ స్త్రీవర్గెస్మృతాబుధైః॥ యువర్గెపుంసకంక్షేయం శవర్గెతద్వదేవహి॥

తా॥ అవర్గముదేవచింత క-త-య-శ-వర్గములు మనుష్యచింత, చ - ట - వర్గము పక్షిచింత, ప-వర్గము రాక్షసచింత, అ-వర్గము బ్రాహ్మణులు క-వర్గము క్షత్రియులు, శ-వర్గము వైశ్యులు,ట-యవర్గములు శూద్రులు, త-ప-వర్గములు చండాలాదులు, ఇట్లుచోరాదులను తెలిశేది, అ-ప- స్త్రీలు, క-త-య-శవర్గములు, పురుషులు,చ-ట-వర్గము, నపుంసకులు- అనియెరుగునది.

వర్ష ప్రశ్నఫలం.

శ్లో॥ తిథివారక్ష యోగానాం యుతిసంవత్సరాన్వితా। ప్రశ్నానామాక్షరైర్యుక్తా త్రిభాగశ్శేషకేఫలం ॥ ఏకేనక్లేశస్సమతా ద్వాభ్యాం చత్రితయేస్సుఖం॥

తా॥ తిథివారనక్షత్రయోగమును సంవత్సరమును ప్రశ్నాక్షరములనుకూడి, మూడింటను భాగించిన శేషంవకటికష్టము రెండుసమము, మూడుసుఖము, అని సంవత్సరఫలమును చెప్పేది.

రాజకృపాచింతాజ్ఞానం.

శ్లో॥ ప్రభువర్ణాంగుణైర్హన్యాత్తు ఘటభిర్యుక్తవహ్నిహృత్ । ఏకేనస్వల్పమానస్యాత్తు ద్వాభ్యామానాధికంవదేతు। త్రిశేషేనైవమానంస్యాత్తు ఇత్యేవత్ప్రశ్నలక్షణం॥

తా॥ ప్రభుప్రయుక్తనామాక్షరములనుమూడింటనుగుణించిగతఘడియలు కల్పిమూడంచేభాగించిన శేషం వకటిమిగిలితే స్వల్పాభిమానము, రెండు మిగిలితే కృపాధికము, మూడుమిగిలితే కృపాశూన్యములని తెలిశేది.

అశ్వగజాదిప్రశ్న.

శ్లో॥ ప్రశ్నాదిత్రిగుణఃకార్యః వస్తువర్ణైక్యరూపయుక్। ఏవ్యాశ్వ శ్వేషజాక్షేయం సమేపాత్రస్యథాసమే॥

తా॥ ప్రశ్నాక్షరములను మూడింట గుణించివస్తువయొక్క నామాక్షరములు కల్పి వకటికూడి రెండింట భాగించగా శేషము వకటిమిగిలితే ప్రాప్తికలుగదు, రెండుమిగిలితే ప్రాప్తికలదని, అశ్వగజాదిలాభప్రశ్నలకు చెప్పేది.

రోగనివృత్తిప్రశ్న.

శ్లో॥ తిథివారాదిసమ్యోగో ద్వాభ్యాంగుణిత వేదయుక్ । వర్ణాన గుణితంద్వాభ్యాం సంయుక్తాసాగర స్తథా॥ వహ్నిభిర్భాజితే శేషంఫలం తస్యప్రకీర్తితం । ఏకేనధనాభావ శ్చిరరోగిద్వి శేషకే॥ శూన్యేననిధనంజ్ఞేయం రోగతస్సర్వదాబుధైః॥

తా॥ తిథిగడియలుకల్పి రెంటగుణించి నాలుగుకల్పి ప్రశ్నాక్షరములను రెంటగుణించి నాలుగుకల్పి రాశిజేసి మూట భాగించిన శేషం వకటిమిగిలితే మృత్యువులేదు రెండుమిగిలిన బహుకాలమువరకుజాడ్యముండును శూన్యమైతే మృత్యువు కలుగును.

ద్రవ్యప్రాప్తిప్రశ్న.

శ్లో॥ ఘటికారామగుణితా తద్వర్ణై మిశ్రితాశనైః । వేదైర్హ్వాత శేషంచే ద్వమేప్రాప్తినాన్యథా॥

తా॥ ప్రశ్నకాలగడియలు మూటగుణించి ప్రశ్నాక్షరములను కల్పి అయిదుచేర్చి నాలుగింట భాగించగా వకటి మూడు మిగిలినద్రవ్యములభించును రెండునాలుగుమిగిలినద్రవ్యములభించదని తెలియవలెను.

రాజమూలాత్ ద్రవ్యలాభప్రశ్న.

శ్లో॥ ప్రభోర్నామగుణైస్త్రిన్యాతు స్వవర్ణైమిశ్రితంహరేతు। రామైర్భుక్తంవిజానీయ్యాతు ఏకశేషేద్వికేనహి । త్రిశేషేచిరకాలేన ద్రవ్యప్రాప్తిర్భవిష్యతి॥

తా॥ ప్రభువుయొక్క నామాక్షరములను మూడింటగుణించితనయొక్క నామాక్షరములుకల్పిమూడింటభాగించగా శేషంవకటిఅయినద్రవ్యలాభము, రెండయినలేదు, మూడైనబహుకాలమునకుపైనద్రవ్యా

లాభముకద్దు. బంధుప్రాప్తిచింత.

శ్లో॥ ఘటిభిస్తిథిసంయుక్తా త్రిభిర్భాగంసమాహరేత్ । ఏకశేషే భవేద్వృద్ధిః ద్విశేషేబహుయత్నతః ॥ త్రిశేషేనైవసిద్ధిస్యా ఏకత్రప్రశ్నస్యలక్షణం॥

తా॥ ప్రశ్నఘడియలును తిథియునుకల్పిమూడింట భాగించగా శేషము వకటి అయిన బంధు దర్శనముకలుగును. రెండుమిగిలిన లఘుప్రయత్నముచే కలుగును మూడుండిన బంధుప్రాప్తిలేదని యెరుంగునది.

సంతానచింత.

శ్లో॥ చతుర్గుణాత్తిథిస్సైనా మిశ్రితావారయోగకైః । ద్వాభ్యాం భాగేనయల్లబ్ధం త్రిఘ్నం వేదహృదంచయత్ ॥ ఏకశేషవిలంబేవద్విశేషేనైవసంభవేత్ । అచిరేణైవకాలేన త్రిచతుశ్శేష కేవదేతు॥

తా॥ ప్రశ్నతిథినినాలిగింటగుణించి వకటికల్పివారమునుకల్పి రెంట భాగించగా వచ్చిన లబ్ధమును మూడింటగుణించి నాల్గిట భాగించగా శేషంవకటిమిగిలితె బహుకాలమునకుపైన సంతానముకలుగును, రెండుమిగిలిన సంతానములేదు మూడునాలుగుమిగిలిన శీఘ్రముగ సంతానము కలుగును. అస్యాంగర్భోస్తివానాస్తివేతిప్రశ్న.

శ్లో॥ వర్ణాంమాత్రసంఘాతః త్రిఘ్నస్సప్తావశేషతః । విషమేగర్భసంభూతిః సమేనాస్తితిసంపదేతు॥

తా॥ వర్ణాంకమును మాత్రాంకముచేగుణించిపునఃమూడింటగుణించి, యేడింటభాగించగా శేషం విషమాంకమయినగర్భధారణముకద్దు, సమమైనలేదు అనియెరుంగునది. అన్యప్రకారః.

శ్లో॥ వారస్త్రిగుణితంకార్యం తిథిభిశ్చసుసంయుతం । ద్వాభ్యాం భక్తంచతచ్ఛేషం సమేనాస్త్యసమేఫలం॥

తా॥ వారమును మూడింటగుణించి తిథికల్పి రెండింట భాగించగా వకటి గర్భమునిశ్చయము రెండులేదు అని తెలిసేది.



శ్లో॥ ప్రశవర్ణాంకమాత్రాంక తిథివారర్క్ష సయుతం । స ప్తభక్తావ శేషేణ సమే స్త్రీవిషమేపుమాన్॥

తా॥ వర్ణాంకమును మాత్రాంకమును తిథివారనక్షత్రములనుకల్పి యేడింట భాగించిన శేషం బేసిఅయినచో పురుషుడును సమమైన స్త్రీ యనితా॥

పుత్రకన్యాప్రశ్న.

శ్లో॥ తిథివారర్క్ష యోగానాం పత్నీనామాక్షరైర్యుతః । త్రితిభేన తచ్ఛాపి పహ్నిన్యాచ్ఛేషజంఫలం॥

తా॥ తిథివారనక్షత్రములను స్త్రీయొక్క నామాక్షరములుకల్పివక టిచేర్చి మూడింటభాగించగా శేషంఫలం.

శ్లో॥ ఏకాంకేనభవేత్పుత్రః ద్వాభ్యాంకన్యాంవినిర్దిశేతు । త్రిశేషేగర్భసంపాతః జ్ఞాతవ్యంసర్వదాబుధైః॥

తా॥ వకటిమిగిలిన పుత్రసంతానము, రెండు స్త్రీసంతానము, మూడు గర్భవిచ్ఛిత్తు అని తెలిసేది.

దుర్గప్రాప్తిప్రశ్న.

శ్లో॥ రామైర్గుణితవారస్తునక్షత్రైర్యోజితంత్రిహృతు । దుర్గప్రాప్తిర్యేకశేషే ద్వికసంధిత్రికేనహి॥

తా॥ వారమును మూడింటగుణించి నక్షత్రమును కల్పి మూడింట భాగించగా వకటిదుర్గలాభముకలుగును రెండుసంధికలుగును మూడు లాభము లేదు.

పరచక్రగమనచింత.

శ్లో॥ ఘటికాపంచభిర్గుణ్యా దినర్క్షాంవిశ్వసంయుతం । ద్వాభ్యాం భాగేతుయచ్ఛేషం ఫలంతస్యవదామ్యహం। ఏకేనాగమనంవింద్యాత్ ద్వాభ్యాంనైవాగమోభవేత్॥

తా॥ ప్రశ్నగడియలను అయిదింటగుణించి తిథినక్షత్రములను కల్పి పదమూడుకల్పి రెండింటభాగించగా శేషంవకటైన పరదేశము పోయిన వాడువచ్చును, రెండురాదుఅని తెలిసేది.

శ్లో॥ దేశనామాక్షరైర్యోగో ఏకహీనో త్రిభిర్భ్యజేత్ । ఏకశేషే తురు ద్ధేన ఆగమిష్యతి నిశ్చయః ॥ పలాయనం స్వతస్తస్య దేశముత్తి ద్వశేషకే । త్రిశేష కేభవేద్దుఃఖం యుద్ధేనైనర్తి యోమహాన్॥

తా॥ ప్రశ్నాక్షరము లలో దేశనామాక్షరములుకల్పి వకటితీసివేసి మూడింటభాగించగా శేషంవకటి శత్రువుడు యుద్ధానికివచ్చును రెండు దేశమును విడిచిపోవును మూడు దుఃఖముచేత యుద్ధమందు క్షయ ముపొందును అని తెలియవలెను. యుద్ధేజయాజయ ప్రశ్న.

శ్లో॥ ఉభయో స్త్రిగుణం నామాతాత్కాలి తిథివారక్షయుక్ ।వహ్ని భిర్భాతే శేషం దధికంజయకృద్భవేత్ ॥

తా॥ ఉభయులనామాక్షరములను మూడింటగుణించి తిథిగడి యలుకల్పి మూడింట భాగించగా శేషం యవరికి అధికముగనుండు వోవారు జయించును అనియెరుగునది. గంతవ్యచింత.

శ్లో॥ తిథివారరక్షయోగానాం యోగోనామ యుత స్తథా ద్విగు ణోనహ్నిభిర్యుక్తో శేషేణఫలమాదిశేత్ ॥ ఏకేనయామంభవతి ద్వాభ్యాంచస్థిరతాంభవేత్ । శూన్యేనచిరకాలేన ఇతిగంతవ్యలక్షణం॥

తా॥ తిథివారనక్షత్రయోగములు కలిపి మూడుచేర్చి రెండింటగు ణించి మూడింటభాగించగా శేషంవకటి శీఘ్రముగా ప్రయాణముకలు గును రెండుఆలస్యము శూన్యమయిన ప్రయాణము లేదు.

దూతశ్చవితోవానవా.

శ్లో॥ తిథి స్త్రిగుణితాకార్య పంచయుగ్వారమిశ్రితా । సప్తభిర్గుణి తోద్వాభ్యాం భక్తశ్చైవఫలంవదేత్ ॥ ఏకేనచవితోదూతః శూన్య శేషోద్విని శ్చయః॥

తా॥ తిథినిమూడింటగుణించి అయిదుకూడి వారముకల్పి పునఃయే డింటగుణించిరెండింటభాగించగాశేషంవకటియయినచోరావలసినమనిషి రాడుశూన్యమైనవచ్చును.

దూరంకనున్నాఁడనవర్తతే.

శ్లో॥ ప్రశ్నవర్ణాంకమాత్రాంక యోగోద్వాభ్యా హతోగ్నియుక్। వసుభిశ్చహరేర్భాగం శేషాంకేఫలమాశేతు ॥ ఏకేనసంస్థివస్తత్రద్వితీయ్యేమార్గమాశ్రిత॥ తృతీయ్యేచోర్యమార్గేషు చతుర్ధేగ్రామసన్నిధౌ। పంచమేపునరావృత్తి షష్ఠన్యాసమాచరేతు ॥ సప్తమేచగృహాక్షేయంఅష్టమే గోరసంకులా ॥

తా॥ ప్రశ్నవర్ణాంకమాత్రాంకములనుకల్పి రెండింటగుణించిమూడుకల్పి యెనిమిదింట భాగించగ శేష వకటిఅయిన స్థావరములోనున్నాడు రెండు మార్గములోనున్నాడు మూడు దొంగతోవస్తున్నాడు. నాలుగు గ్రామసమీపానికి వచ్చినాడు, అయిదు ప్రయాణముపై నిల్చి మళ్ళివస్తాడు, ఆరు జాడ్యముతోనున్నాడు, యేడు ఇంటిలోనున్నాడు, యెనిమిది దొంగలచే చిక్కుపడ్డాడు, అని తెలిసేది. యిది శాంతనిర్గమనప్రశ్న.

శ్లో॥ ప్రభుస్వనామయోర్వైక్య ద్విఘ్నంచతురగైర్యుతం । త్రిభిర్విభక్తశేషాంకే ఫలంబ్రూయాచ్చుభాశుభం । ఏకేనచిరకాలేనద్వితీయ్యేబహుకాలతః। శూన్యేశేషే మహాదుఃఖా ధీనాద్రవ్యేనముంచతే॥

తా॥ ప్రభువునామాక్షరములు స్వనామాక్షరములుకల్పి రెండింటగుణించి నాలుగు కల్పి మూడింటభాగించగా శేషంవకటి శీఘ్రముగావెళ్లి ప్రభువును చూచును రెండు బహుకాలమునకుపైన చూచును శూన్యమయితే దుఃఖ చేతనముచే మునిగిపోయినాడు ప్రభువునుచూడుడు.

ఉపద్రవవిచారి.

శ్లో॥ నక్షత్రంత్రిగుణంకార్యా తిధియుక్త్రిహృతంఫలం। స్వల్పస్సమోధికోజ్ఞేయ, ఏకద్విత్రిభిశేషకె.॥

తా॥ నక్షత్రమును మూడింటగుణించి తిధికల్పి మూడింటభాగించగా శేషవకటిమిగిలిన స్వల్పోపద్రవము రెండులేదు మూడుఅధికముగా నుపద్రవముకలుగునటు.

నష్టప్రాప్తిచాలు.

శ్లో॥ ప్రశ్నాక్షరైస్త్రిభిర్న్యస్య తత్కాలఘటికాన్వితా। ద్వాభ్యాం భక్తాత్వేకశేషే ప్రాప్తిర్వ్యాప్యాపరేహి॥

తా॥ ప్రశ్నాక్షరములచేత తత్కాలఘటికలను కూడిన, రెండింట భాగించగా శేషము ఒకటైనచో నష్టద్రవ్యము దొరుకును, రెండు గాంకదని తా॥

చోర ప్రశ్న.

శ్లో॥ వస్త్వక్షరగుణైర్యోగైః ప్రయుక్తాక చహృత్పంచభిః। ఏకేనస్వగృహాంతస్థః ద్వితీయేబహిరేవచ। తృతీయేతియనాగతే చతుర్థే స్థానసన్నిధౌ॥ శూన్యే ఏలుకవినోదేన హృత కేనైర్నలభ్యతా॥

తా॥ నష్టవస్తువు యొక్క అక్షరములు ప్రశ్నాక్షరములు కలిపి మూడుచేర్చి అయిదింట భాగించగా శేషము ఒకటి స్వగృహమందున్నది, రెండైనటి వెలుపలనున్నది, మూడైనయెడల గృహమందున్నది, నాలుగు స్థానసన్నిధయందున్నది, అయిదు వినోదముగాను వస్తువును తీసినారని తా॥

చోరస్థితిజ్ఞానం.

శ్లో॥ పూర్వాపరేచపూర్వస్థః దక్షిణోత్తరయోరుత్తరం। అగ్నివాయుకోణమధ్యే మధ్యస్థానం వినిర్దిశేత్॥ నైఋతీశానమధ్యేమధ్యస్థానంచ వినిర్దిశేత్। రుద్రరాక్షసయోర్మధ్యే రుద్రస్థానంచ విచారయేత్॥ పూర్వదక్షిణయోర్మధ్యే మధ్యస్థానంచవిశేషత। తోరయోరుత్తరాచ యోద్దృష్టౌ స్థితో ముత్తరంగావదేత్॥ పూర్వోత్తరాయోశ్చ వదేత తత్పూర్వస్థవిచారణాత్॥

తా॥ పృచ్ఛకుడు ప్రశ్నచేయుకాలమున పూర్వపరదిగ్వీక్షణము కలిగితే చోరుడు పూర్వదిక్కునందున్నాడు, దక్షిణోత్తరదిక్కులుచూచితే ఉత్తరదిక్కునందుండును, వాయువ్యాగ్నేయములను చూచినచో ఆదిక్కులయొక్క మధ్యస్థానమున ఆదిక్కుల మధ్యనయిన స్థలమును, నైఋతీశాన్యములను చూచిన యీశాన్యదిక్కునందును, పూర్వాప

...ణదిక్కులను చూచినచో ఉభయదిక్కులమధ్యయందుండును। పశ్చిమోత్తరములను చూచినచో తత్పూర్వదిక్కులయందుండునని తా॥

వార్తాప్రశ్న.

శ్లో॥ వారర్క్షయోగయోగంచ తిథిఘ్నా వేదయుక్త్రిహృత్ । సత్యేకేనతథామిద్యా ద్వాభ్యాం శేషత్రయోతథా ॥ తిదాదాసత్య తాయాంతి పశ్చాన్మిథ్యావదేద్ధ్రువమ్॥

తా॥ వారనక్షత్రయోగములను కలిపి తిథచేగుణించి నాలుగుకలిపి మూడింట భాగించగా శేషంనకటివచ్చిన వార్తనిశ్చయము, రెండుఅబద్ధము, మూడుమొదలునిశ్చయం, నాలుగబ్ధమని తా॥

చిరామిత్రస్యప్రశ్న.

శ్లో॥ తిథివారర్క్షయోగాస్తు ప్రభునామ్నాహతస్త్రిభిః । యుక్తస్య ద్వాభజితోద్వాభ్యాం ఏకమైత్రీర్వకేనహి॥

తా॥ తిథివారనక్షత్రయోగములను ప్రభునామాక్షరములచేగుణించిమూడుకలిపి రెండింటభాగించగా శేషంవకటిమిత్రత్వముకద్దు, రెండుమిత్రత్వములేదని తా॥

యత్నజ్ఞానచింత.

శ్లో॥ తిథియోగోహతఃకార్యః సంక్రాంతెదినయుక్గృహాత్ । హత ద్వాభ్యాంశేషలబ్ధా గణనీయస్త్రిభిహృత । ఏకశేషనపత్నంచద్విశేషేశీఘ్రమేవచ॥ త్రిశేషేచిరకాలేన జ్ఞాతవ్యాసర్వదాబుధైః॥

తా॥ తిథినియోగముచేగుణించి సూర్యుడున్న రాసిదినములుకలుపుకొని రెండింటగుణించి మూడింటభాగించగా శేషంవకటికార్యభంగం, రెండుశీఘ్రముంగా కార్యానుకూలమగును, మూడుఆలస్యమని తా॥

మృత్యుజీవప్రశ్న.

శ్లో॥ రామబాణరసాసిద్ధి నందారుద్రాశ్చజీవనం । రూపపక్షయుగాద్రిచదశసూర్యైర్నజీవనం ॥ ఉదయాద్ఘటికాత్రిఘ్నా తిథివారేణ సంయుతా । సూర్యైశ్చవిభజేద్ధీమాన్ విజ్ఞేయంమృత్యుజీవనం॥

తా॥ ఉదయాదిగడియలను మూడింటగుణించి తిథివారములనుకలిపి పన్నెండింట భాగించగా శేషం 3-౫-6-౮-౯-౧౧ జీవించుతారు, ౧-౨-౪-౭-౧౦-౦ మృత్యువచేయుచు, అనిరోగికిచెప్పేది.

వృష్టిప్రశ్న.

శ్లో॥ తాత్కాలఘటికాద్విఘ్న త్రిహృత్సైః కేసనత్వం ।ద్వాభ్యాం కించిద్విల బస్యాద్గ్రామదూరేతివృష్టికృత్॥

తా॥ ప్రశ్నఘడియలను రెండింటగుణించిమూడింటభాగించిన శేషం ఒకటిశీఘ్రముగా వర్షముకురుసును, రెండైనచో కొంచమాలస్యము, మూడుదూరపుగ్రామమున కురుసును. [అముకస్యమిాలనప్రశ్న.]

శ్లో॥ ఘటికాత్రిగుణాసైకా స్సప్తభిస్స యుతాపునః । చతుర్భిర్భాజితాతన్నా శేషాంకఫలమాదిశేత్॥

తా॥ ప్రశ్నగడియలను మూడింటగుణించి యెనిమిదికలిపి నాలిగింటభాగించగా శేషము. [ఫల ౧.]

శ్లో॥ ఏకశేషే చమిాలనం ద్విశేషే గమనాంతరే । త్రిశేషేదర్శనాభావః సముద్రైస్తుసకృద్భవేత్॥

తా॥ ఒకటిప్రయత్నించినమనిషి అగుపడుతాడు, రెండుమార్గమధ్యమందు అగుపడుతాడు, మూడుఅగుపడడు, నాలుగుజలప్రాల్యము నందు సకృత్తుగా నగుపడును. మిత్రదర్శనప్రశ్న.

శ్లో॥ తిథివారర్క్ష యోగానాం యోగోద్వాభ్యాం హతస్త్రిభిః। యుక్తోద్వాదశభిర్భాజ్యం శేషేణప్రశ్నమాదిశేత్ । హాస్యయుక్తాస్తితో భూమ్యాం స్వస్థానయుతోజనైః ॥ తాంబూలాద్యుపచారైశ్చ ఏకశేషేణతద్భవేత్ । వ్యాయామేనయుతశ్చాపి స్వల్పమానచమిశ్రితా ॥ ఉద్యోగవార్తశ్రవణం ద్విశేషేదర్శనాద్భవేత్ । పశ్చాత్కార్యప్రసంగేన గమనంచత్రిశేషకే॥ వేదశేషతుగ తస్య జలేనకరనుద్ధిదా। పంచశేషేతుసుప్తస్య బుద్ధిశోభోజన భవేత్॥ రసశేషమార్గమధ్యే దర్శనం

వశ్చితంభవేత్ । స్త్రీభోగంవ్యవహారశ్చ సప్తశేషేవినిర్దిశేత్ ॥ అష్టశేషేతిదాదృష్టే చిత్తోద్వేగ స్తథాభవేత్ । నంద శేషేయదాదృష్టేధర్మకార్యేషుతత్పరం దశమే రాజసన్మానం రుద్రేభోజనమేవచ । ద్వాదశే దుఃఖతోజ్ఞేయా స్త్రీభోగంక స్తుమిచ్ఛసి॥

తా॥ తిథివారనక్షత్రయోగములను కలిపి రెండింటగుణించిమూడు కలిపి పన్నెండింట భాగించిగా శేషంవకటిమిగిలి పరిహాసముచేత స్వజనముతో స్వస్థతగాయుండి తాంబూలాదులు చేయుచూ యత్నించిన మనిషిఅగుపడును, రెండువ్యాపకముచే స్వల్పజనముతో కూడుకుని ఉద్యోగవార్తను వినియుండుకాలమున దర్శనమప్రను, మూడుఅనంత కార్యప్రస్తావముచే మార్గమునందు కనుపడును, నాలుగురహస్యముగ హస్తప్రక్షాళనము చేయుచుచుండును, అయిదునిద్రయుండుండగా లేక భోజనకాలమునందుండగాను, ఆరుమార్గ మధ్యమందును, ఏడు స్త్రీ భోగంలేక వ్యవహారమందుండగాను, యెనిమిది ఉద్యోగచింతతోనుండగాను, తొమ్మిది ధర్మకార్యములందుండగాను, పదిరాజసన్మార్గము తోనుండగాను, పదకొండు భోజనమునందుండగాను, పన్నెండుదుఃఖముచే కూడుకునియుండగాను, లేక స్త్రీభోగాపేక్షకలిగి యుండగాను, యత్నించినవాని దర్శనము కలుగును. కార్యపరిమితిచింత.

శ్లో॥ తిథివారర్క్ష యోగస్తు త్రిఘ్నంమధ్భిర్యుత స్తథా । అర్కస్తువిభజేద్భాగం శేషాంకేష మాదిశేత్ ॥ ఏకేనపక్షద్వితీయేన మాసంబుతు స్త్రిభిస్యాదయనంచతుర్భి॥

తా॥ తిథివారనక్షత్రయోగములను మూడింటగుణించి ఆరు కలిపి పన్నెండింటభాగించగా శేషంవకటిమిగిలితే పదిహేనురోజులు కార్యావ్యవధానము, రెండు మాసము, మూడు-రెండుమాసములు, నాలుగు-నాలుగుమాసములు, అయిదు-యెనిమిదిమాసములు, ఆరు-వకసంవత్సరము, ఇట్లుయేకోత్తర వృద్ధిగా తెలిసేది.

అకారాదివర్ణ ధ్రువకము.

సూ॥ అర్క౧౨-ప్రకృతి౨౧-ఈశానా౧౧- ధృతిః౧౮- షండాద శా౧౫- స్తథాజాతి ౨౨- అష్టాదశ౧౮- రదా౩౨- తత్వా౨౫- ఏకోన వింశతిః౧౯- తత్వా౨౫- విశ్వా౧౩ భవా౧౧- ఏకవింశతిః౨౧-మూ ర్ఛ్నా౩౦-దశో౧౦-తిథి౧౫-మూర్ఛనా౨౧-గ్రామనేత్రే౨౩-షడ్వి శతిః,26- దశస్మృతః౧౦- షడ్వింశ,26- దశ౧౦- విశ్వాష్టి౧౩-అశ్వి న్యౌ౨౨_పంచగుణ౩౫- స్తథాపంచాబ్ధిర౫-మను౧౪-ధృత్యా౧౮- స్తు ౨౭-రామేంమః౧౩-శరవహ్నయః౩౫-వస్వష్టి౮౮- ధృతి౧౮ షడ్వి శ26 తారక౨౭ షడ్భుజా26 స్తథాకాలా 16 షట్కా 26 విశ్వా ౧౩ స్త్రీంశ్చాద్రశ్చతె ౧౩ బాణగుణ౩౫ సర్మష్వి 26 శరరామాశ్చ ౩౫-రదా౩౨ బాణగుణ౩౫ యునాః౨౨-99. అథవర్ణాంశములు.

తా॥ అ౧౨-ఆ౨౧-ఇ౧౧ఈ౧౮-ఉ౧౫-ఊ౨౨,ఋ౧౮, ౠ౩౨ ఌ౨౫లూ19 ఏ౨౫ ఐ౧౩ ఒ౧౧ఓ౨౧ అం౩౦ అః౧౦క౧౫ ఖ౨౫ గ౨౩ ఘ 26 చ౧౦ ఛ26 జ౧౦ఝ౧౩ట౨౨ఠ౩౫ డ౩౫ ఢ౧౪ త ౧౮ థ౨౭ ద౧౩,ధ౩౫ప౨౮ఫ౧౮ బ26,భ ౨౭, మ26, య16 ర26 ల౧౩ వ౧౩ శ౩౫ ష26 స౩౫ హ౩౨శ౩౫ క్ష౧౨.

లాభలాభప్రశ్న.

శ్లో॥ లాభేలాభద్విచత్వారి తుర్యోభాగంత్రిభిస్త్రిభిః । ఏకశే షేతులాభస్య ద్విశేషేస్వల్పలాభకృత్ । శూన్యశేషేతుహానిస్యా ల్లాభాలాభస్యలక్షణం॥

తా॥ నలభై రెంటిని వర్ణాంకములు కలిపి మూడింటభాగించగా శే షంఒకటిలాభమున్ను రెండు స్వల్పలాభము శూన్యమయితేలాభము లేదని తా॥

మరణజీవనప్రశ్న.

శ్లో॥ జీవనేమరణేష్టేపచత్వారింశఃప్రకీర్తితాః। లబ్ధభాగంత్రిభిర్భా గ్యాం శేషాంకేనఫలంస్మృ [illegible] వాపత్యం యత్నసాధ్యంద్వి

శేషకే। శూన్యేతు మరణం ప్రోక్తం జ్ఞాతవ్యస్సర్వదాంబుధైః॥

తా॥ వర్ణాంకమును క్షేపకమును సలుభై నికలిపి మూడింట భాగించిన శేషం వకటి జీవించును రెండు అనేక ప్రయత్నములు జేయగా జీవించును, శూన్యమయిన మరణము, [సుఖదుఃఖప్రశ్న.]

శ్లో॥ సుఖదుఃఖ క్షేపకస్తు అష్టరామమితిస్మృతం। అత్ర భాగం లోచనాభ్యాం ఏక శేషే సుఖం భవే॥ శూన్యే దుఃఖం విజానీయ్యాత్ సుఖదుఃఖస్య లక్షణం॥

తా॥ వర్ణాంకమును క్షేపకమును ముప్పైయయిదు కలిపి రెండింట భాగించగా వకటి సుఖము శూన్యమయితే దుఃఖము.

గమనాగమనప్రశ్న.

శ్లో॥ గమనాగమనే రామశ్చ క్షేపకః ప్రకీర్తితాః। త్రిభిర్భాగం సమాహృత్య ఏక శేషే గమస్స్మృతః ద్వాభ్యాం స్థితివినిర్దిష్టా శూన్యే హానిస్స్మృతాబుధైః॥

తా॥ ప్రశ్నవర్ణాంకమును క్షేపకమును ముప్పైగునుకలిపి మూడింట భాగించగా శేషం వకటి గమనకలుగును, రెండు గమనం లేదు, మూడు హానికలుగును. [జయాజయప్రశ్న.]

శ్లో॥ జయాజయే క్షేపకస్తు చతుస్త్రింశః ప్రకీర్తితా। రామైర్భాగం సమాహృత్య జయాద్యాదేః శేషకే ద్విశేషే మధ్యమాజ్ఞేయా జయా శూన్యత్రి శేషకే॥

తా॥ ప్రశ్నవర్ణాంకమును క్షేపకమును ముప్పదినాలుగును కలిపి మూడింట భాగించిన శేషం వకటి జయము, రెండు మధ్యమము, శూన్యమయితే అపజయము, ఇదే మాత్రా యాత్రప్రశ్నయందును జెప్పదగును.

గర్భాగర్భప్రశ్న.

శ్లో॥ గర్భప్రశ్నే క్షేపకస్తు షట్త్రింశక్కథితో ద్విజైః। పూర్వైర్భాగం సమాహృత్య గర్భోభవాచ్యైక శేషకే॥ సందేహాస్తుద్వి శేషస్యా

శూన్యేనాస్తీతినిశ్చయః॥

తా॥ ప్రశ్నాక్షర వర్ణాంకములు క్షేపకములు ముక్కోయాటలను కలిపి మూడింటభాగహరించగా శేషమొకటిగల్గినయెడ జయము, రెండు సందేహము, శూన్యమైతే శూన్యమని తెలియవలెను.

కార్యావధిప్రమాణం.

శ్లో॥ అథానుభూతావనధి క్రియావిశేషయాం హ్యాయతేకాత్ర కాలోత్రి యస్యవిజ్ఞానమాత్రతః॥ అధిసంచరసస్య నాగసంపదికీర్తి వార౪,౫,౬,౭,౮,౯,౧౦,౧౧ అవర్గాష్టకేవిభ్యాగిణాయేచ్చత్రితస్సుకీ। ప్రశ్నవర్ణాంకమాత్రాంక వర్గమాత్రాంకమాత్రికా॥ ప్రశ్నవర్ణాంకమాత్రాంకసేక్రతాగ్నిభిర్భజేత్। ఏకశేషేదినంప్రోక్తం ద్వికేషేష క్షీణతః। శేషత్రయేచమాసస్యాత్ శూన్యశేషేతుహాయనం॥ ఏవం యథాతథావాచ్యం విశేషైశ్చనదేశ్చథః। సేద్బృంషైచయల్లబ్ధ మూలే యోజ్యంచ బాగ్నిభిః॥ పిథజీవినసావాచ్యా శేషతుల్యాత్రతూరిభి। లబ్ధమూలేనసంయోజ్యం భజేచ్చన్తభిర్బుధైః॥ శేషతుల్యాత్రినాగస్య శుక్లకృష్ణవిభేదతః। గర్భప్రశ్నేచగర్భిణ్యా కార్యాకార్యవినిశ్చయః॥ శుక్లకృష్ణక్రమేణైవ గణయేద్గురు క్రతః। లబ్ధమూలేనసంయోజ్యా వహ్నిభిర్విభజేత్తథా॥ శేషతుల్యఘటీజ్ఞేయా స్వరభేదవిశారదైః। పక్షాశరేంగభిర్భాగఃమాసేద్బృష్టైర్భిర్భజేత్ వర్షదృష్టైశ్చనైర్భాగః శేషంపూర్వోక్తమేవచ। ఏవంకాలస్యవిజ్ఞానమ ర్థాసమ్యక్ప్రకీర్తితాః॥ పరీక్షితాయశిష్యాయ జ్ఞేయంవత్సరవాసినే। తేననోకుస్యతేదీవివాచ్యా పత్యాపువర్తతే॥

తా॥ ప్రశ్నఅవధినిర్ణయించేటందుకు క్షేపకములచేత ఫలాఫలములు తెలియవలెను అవర్గాదిదశాంకము ప్రశ్నమాత్రాంకమునువర్ణ ధృవాంకములు ఏకముగా కలిపి నాలిగింట భాగించగా శేషము నొకటి యైతె ఒకరోజు, రెండుపక్షము, మూడుమాసము, నాలుగుసంవత్సరము

అని తెలియవలెను ఇందుగాను దినములు నిమ్నగ్నగా తెలియుటకై వత్సరాంక మాసాత్ప్రక పక్షాంకమానుకూడి నాల్గిట భాగించిన లబ్ధమునుమూల రాశిలో కల్పి దానియిరువదిట భాగించగా మిగిలిన శేషమును సంవత్సరము గా తెలిశేది, లబ్ధమును మూలరాశిలో కల్పి ఆమూలరాశి పన్నెండింట భాగించగా శేష మాసములు, లబ్ధమునుమూలరాశిలో కలిపి ముప్పదింట భాగించగా తిథులు, శేషమును పదిహేనింట భాగించగా శేషము శుక్లకృష్ణపక్షములు శేషముముప్పదింట భాగించిన లబ్ధమును మూలరాశిలో కలిపి యేడింట భాగించగా శేషం వారములు శుక్లపక్షమునందు గురువారము మొదలు కృష్ణపక్షమున శుక్రవారము మొదలు అని తెలియవలెను, యేడింట భాగించిన లబ్ధమును మూలరాశిలో కలిపి అరువదింట భాగించగా శేష ఘడియలు. పుత్రప్రశ్న [దేవకీ శిమతప్రకారం.]

శ్లో॥ నఖధృవగర్భ శినామధేయా నిత్రయ యుక్తంశిరసంయుతంచ। మునిప్రయుక్తంనవభాగ శేషం సుమేరుమార్గవిమ మేరుమారం॥

పంచభూతస్వరూపనష్టద్రవ్యచింత.

శ్లో॥ తిథివారంచనక్షత్రం లగ్న ధృవకమిశ్రితం। పంచభూహార తేభాగం నష్టద్రవ్యం విచింతయేత్॥

తా॥ తిథివారనక్షత్రలగ్న ధృవకములను కలుపుకొని అయిదింట భాగించగా శేషము.

శ్లో॥ పృథివ్యాంచనష్టద్రవ్యం జలేతుజలసన్నిధౌ। స్తేజోమనుష్యహస్తేను వాయుశ్చైగృహాంతరే॥ ఆకాశేచోర్ధ్వతో ద్రవ్యం నష్టద్రవ్యాప్రదర్శయేత్ ॥

తా॥ వకటిమిగిలిన భూమితత్వము నష్టద్రవ్యము భూమియందున్నది రెండు జలతత్వము జలమునందున్నది, మూడు తేజోతత్వము మనుష్యుల హస్తములో నున్నది నాలుగు వాయుతత్వము గృహములో పలనున్నది అయిదు ఆకాశతత్వముపైన నున్నదని తెలిశేది.

నష్టద్రవ్యస్వరూపప్రశ్న.

శ్లో॥ అవర్గం వర్తులంప్రోక్తం దీర్ఘంచైవ కవర్గకం। చవర్గంచత్రికోణంచ ఖడ్గాకృతిటవర్గకం। చక్రాకృతితవర్గంచ నాగాకృతిపవర్గకం। యవర్గంచచతుష్కోణం బహుకోణంశవర్గకం॥

తా॥ అ,క,చ,ట,త,ప,య,శ, వర్గములు చేయుకాలమున మొదటిఅక్షరము అవర్గమైయుంతె నష్టవస్తువవర్తులాకారము, కవర్గము పొడుగు ఆకారము చవర్గము త్రికోణాకారము, టవర్గము ఖడ్గాకారము తవర్గము చక్రాకారము పవర్గము సర్పాకారము యవర్గము చతుష్కోణాకారముశవర్గముగాకబహుకోణాకారము. [తాంబూలప్రశ్న.]

శ్లో॥ పూగీపర్ణద్వయోస్సంఖ్యా పంచఘ్నారసభాజితా। లాభాలాభౌసుఖందుంఖంజీవితంమరణంధ్రువం॥

తా॥ తమలపాకులు వక్కలులెక్కచేసి అయిదింటగుణించి ఆరింటభాగించగా వకటిలాభము, రెండు అలాభము, మూడుసుఖము, నాలుగుదుఃఖము, అయిదుజీవితము, ఆరుమరణము,ఈప్రకారముగాకార్యానుకూల ప్రతికూలములు తెలిసేది. [కార్యాసిద్ధ్యాసిద్ధ్యప్రశ్న.]

శ్లో॥ సంఖ్యాప్రశ్నాక్షరాణాం దినతిథిభయుతైకా దశఘ్నార్కభక్తా। శేషత్రైకాష్టకదశశిలేచాచుకార్యస్యభంగః। పట్పంచాబ్ధాభవతి ఫలితం కార్యజాతంచిరాయుక్తే మాయూస్యేష్వధికశుభదంక్షిప్రసాఖ్యంత్వవిఘ్నాత్॥

తా॥ కార్యసిద్ధిప్రశ్నకు ప్రశ్నాక్షరములను తిథివారనక్షత్రములనుచేర్చి పదకొండుతోగుణించి పన్నెండింట భాగించగా శేషము ౧,౮,౧౦,౧౧ కార్యముచెడును. ౪-౬ గి ఆలస్యముతోకూడివచ్చును ౨-3-2 ౯-౦ శీఘ్రముగా కార్యసిద్ధికలుగును.

ప్రశ్నోపయోగఅంధాధినక్షత్రములు.

శ్లో॥ అంధకంతదనుమందలోచనం మధ్యలోచనమతస్సులోచనం।

రోహిణ్యాది ప్రభృతి భం చతుష్టయం సాభిజిచ్చ గణయేత్పునః పునః॥

తా॥ అంధనక్షత్రములు మందలోచన మధ్యలోచన నక్షత్రములు రోహిణి మొదలు కృత్తికవరకు అభిజిత్తుతో కూడ వరుసక్రమముగ రోహిణి అంధనక్షత్రము మృగశిర మందలోచనము ఆర్ద్ర మధ్యలోచనము పునర్వసు సులోచనములని యీనాలుగు నక్షత్రముల వరుసను క్రమముగ జూచునది.

నష్టవస్తుపరిజ్ఞానం.

శ్లో॥ అంధకే లభతే శీఘ్రం మందకే చ దినత్రయాత్। మధ్యకే చ చతుష్షష్టే న ప్రాప్నోతి సులోచనే॥

తా॥ నష్టవస్తువ యెప్పుడు కనపడేది అంధనక్షత్రమైతే అతిత్వరగా కనుపించును, మందలోచనము మూడు దినములలోగాను, మధ్యలోచనము అరువైనాలుగు దినములలోగాను, సులోచనమైతే కనుపించదని తెలియతగ్గది.

దిక్ జ్ఞానం.

శ్లో॥ అంధకే పూర్వతో వస్తు మందకే దక్షిణే తథా। పశ్చిమే మధ్యనేత్రే చ ఉత్తరే చ సులోచనే॥

తా॥ నష్టవస్తువు యుండు దిక్కును తెలిసే క్రమము అంధనక్షత్రము తూర్పుదిక్కునను మందలోచనమైతే దక్షిణమున, మధ్యలోచనము పశ్చిమమున, సులోచనము ఉత్తరమున అని తెలియవలెను.

గతవస్తులాభాలాభజ్ఞానం [ప్రకారాంతరే.]

శ్లో॥ అంధే సద్యః ప్రాప్యతే నష్టవస్తు కష్టాత్ప్రాప్య మందనేత్రే చ తద్వత్। దూరాత్ శ్రావ్యం మధ్యనేత్రే న లభ్యం న శ్రోతవ్యం నైవ లభ్యం సునేత్రే॥

తా॥ నష్టవస్తులాభాలాభమును తెలియు విధము అంధనక్షత్రమైతే శీఘ్రముగా దొరుకును మందలోచనము కష్టముగా దొరుకును మధ్యలోచనము బహుదూరముగ నున్నది దొరకదు సులోచనము వినడము దొరకడము లేదు.

నక్షత్రరీత్యా గతవస్తుపరిజ్ఞానం.

శ్లో॥ మఘాది అర్కమాద్యంతం సమీపే చ వస్తు దృశ్యతే। హస్తాదివస్తు

ర్యాంతంయస్య హస్తేచదృశ్చతే॥ శతతారాద్యమాంతంతు స్వగృహే వస్తుదృశ్యతే। అగ్న్యాదిసర్ప పర్యాంతందృష్టదూరాంతంతథా॥

తా॥ నక్షత్రమునుబట్టి గతవస్తుస్థానమును తెలిసేది మఖానక్షత్రముమొదలు ఉత్తరానక్షత్రమువరకు నీనక్షత్రములలో ప్రశ్నచేస్తే సమీపములో వస్తువకనుపడుతుంది, హస్త ... ని ధనిష్ఠపర్యంతము పరులహస్తములో చూడబడుతుంది ... ఆదలుకొని భరణివరకు స్వగృహాలో వస్తువకనుపడును, కృత్తికమొదలు ఆశ్లేషపర్యాంతము బహుదూరములోనుండును, వస్తుదర్శనము కాదు.

గతవస్తుస్థానజ్ఞానమాహ.

శ్లో॥ తిథివారంచనక్షత్రం ప్రహరేణసమన్వితం। దిక్సంఖ్యయాహతంచైవ సప్తభిర్విభజేత్పునః॥ ఏకేనభూతలేద్రవ్యం ద్వయంచేద్భాండసంయుతం। తృతీయెజలమధ్యస్థం అంతరిక్షేచతుర్థకే॥ తుషస్థాం పంచమేతుస్యా ద్వష్ఠేగోమయమధ్యగం। సప్తమేభస్మమధ్యస్థ మిత్యేతత్ప్రశ్నలక్షణం॥

తా॥ తిథివారనక్షత్రయామములనుకలిపి పదింటగుణించి యేడింట భాగించగా శేషం వకటి గతవస్తువ భూమియందున్నది, రెండు భాండమందున్నది, మూడునీళ్ళలోనున్నది నాలుగుపయినవున్నది అయిదుగడ్డిలోనున్నది, ఆరుపేడలోనున్నది యేడుబూడిదెయొక్కమధ్యనున్నదిఅని యెరుంగునది.

నరాంగస్థితప్రశ్న.

దైవజ్ఞుడునరాకారము లిఖించి శిరంబున మేషము, ముఖంబున వృషభము, గళంబునమిథునము, నాభినకర్కటము, వక్షంబున సింహాన్ని, ఉదరంబున కన్య, భుజంబులతుల, గృహ్యాంబునవృశ్చికం, ఊరువులధనస్సు, జానువుల మకరము, జంఘలకుంభము, పాదంబులమీనము, విన్యాసంబుగాలిఖించి ప్రశ్నచేయు నవసరమున యీఅవయవములలో దేనిని స్పృశించునోదానిలగ్నముగు తెలిసి మనోగతచింతను చెప్పేది. మేష

మృత్యుపాపచింత, వృషభము చతుష్పాదచింత, మిథునము, గర్భచింత, కర్కాటకము వ్యవహారచింత, సింహముకార్యచింత, కన్యపరాంగనాచింత, తుల ధాతుచింత, వృశ్చికము రోగచింత, ధనుస్సు తీర్థయాత్రచింత, మకరం కలహచింత, కుంభము పూజ్యస్థానచింత,మీనము నిర్గమనచింత.

[illegible] నష్టప్రశ్నవిషయః.

తా॥ [illegible] అంకువదింటగుణించి యెనిమిదికలిపితొమ్మిదింటభాగించగా శేషము రవ్యాదిగ్రహముల నేకాదిసంఖ్యచె తెలిసికొనిరవ్యాంగారకులయితె నష్టద్రవ్యము దూరస్థంబై యున్నది చంద్రబుధులుసమీపమందున్నది,గురుశుక్రులు శీఘ్రముగావచ్చును శనిరాహుకేతువులు దృష్టిగోచరముకాదని తెలియవలెను.

పురుషాంగస్ఫురణప్రశ్న.

శ్లో॥ అంగస్పందదక్షిణేభాగే ప్రశస్తస్ఫురణంభవేత్ । అప్రశస్తం తథావామే పృష్టస్యహృదయస్యచ ॥

తా॥ కుడిభాగమున అంగస్ఫురణఅయిన శుభము యెడమభాగమందు స్ఫురణఅయితె అశుభము, ఉభయపార్శ్వములయందు పృష్ఠహృదయములుకూడదు.

శ్లో॥ పృథ్వీలాభభవేన్మూర్ధ్ని లలాటెరవినందన। స్థానంవివృద్ధిమాయాంతి భ్రూనసోః ప్రియసంగమః ॥ భృత్యలబ్ధిశ్చాక్షదేశే కృపాస్త్రధనాగమః । ఉత్కంఠోపగమామధ్యే దృష్టంరాజన్విచక్షణైః॥ దృగ్బంధనేసంగరేచ, జయశీఘ్రమవాప్నుయాత్ । యోషిల్లాభోపాంగదేశే శ్రవణాంతెపిప్రియశ్రుతిః॥ నాసికాయాంప్రీతిసౌఖ్యం ప్రియాప్తిరధరోష్ఠయోః । కంఠేతుభోగలాభస్య ద్భోగవృద్ధిరదోంశయోః ॥ సుహృచ్ఛేద్యశ్చబాహుభ్యాం హస్తేచైవధనాగమః । పృష్ఠేపరాజయోయుద్ధెజయోవక్షస్థలే భవేత్॥ కుక్షిభ్యాంప్రీతిరుద్దిష్టా స్త్రియాః ప్రజననంభగే। స్థానభ్రంశోనాభిదేశే అంత్రేచైవధనాగమః ॥ జానుస్సంధాపరిస్సంధౌ

ఖిలవిద్భిశ్చ వేన్నృపః ఏకదేశోథ వేత్తాన్వమిజంగాభ్యాంరవినల్దన॥ ఉత్తమస్థానమాన్యేతిపదాభ్యాం ప్రస్ఫురణోన్నృపః లాభంచాన్యగమనంభవే కాపాందత లేన్నృప॥

తా॥ మస్తకస్ఫురణ భూలాభము, లలాటము స్థానవృద్ధి, భ్రూమధ్యమందు నేత్రమధ్యమందు మిత్రభేదము, నేత్రాలము లయందు ధనప్రాప్తి, సంగ్రామజయము, నేత్రాంతము ... భము, కర్ణములందు ప్రియవార్త, నాసికమందు సుఖము, ... అధరోష్ఠమందు ప్రియప్రాప్తి, కంఠముస్కంధములందు లాభము, భోగము, బాహువులందు మిత్రప్రాప్తి, హస్తములందు ధనాదాయము, పృష్ఠమందు రాజయుద్ధజయము, వక్షము కడుపు జయము, ... ముభగమందు స్త్రీసంతానము, లింగమందు స్త్రీప్రాప్తి స్థానభ్రష్టము, అండములందు ధనాలాభము, జానుజంఘలయందు సంధులయందు బలాతిశయము, గ్రామదేశాధిపత్యము, ఉత్తమస్థానము, హానికలుగును, పాదములందు, గమనము, ఇవిఅవయవస్ఫురణనుబట్టి పురుషులకు చెప్పదగును యెడమ పార్శ్వము విపరీతఫలము నిచ్చుననుట.

స్త్రీయంగస్ఫురణ ప్రశ్న.

శ్లో॥ లాంఛనేపిటకాంచైవ జ్ఞేయంస్ఫురణవత్తథా । విపర్యయేన విహితః సర్వస్త్రీణాంవిపర్యయః ॥ దక్షిణేపిప్రశస్తాంగ ప్రశస్తంసావ్యాన్వీ శేషతః॥

తా॥ స్త్రీలవిషయమై అంగస్ఫురణప్రశ్న, యెడమపార్శ్వము శుభము, కుడిపార్శ్వము అశుభము, అన్నియు పూర్వము పురుషునికి చెప్పినదానికి వ్యత్యయముగా తెలిసేది. [నేత్రస్ఫురణ ప్రశ్న.]

శ్లో॥ నేత్రస్యోర్ధ్వంహరతిసకలం మానసందుఃఖజాలం। నేత్రోపాంతేదిశతిధనం నాసికాంతేచమృత్యుః ॥ నిద్రస్యాధస్ఫురణమసకృత్సంగరేభంగహేతుః । వామేచైతత్ఫలమవిఫలం దక్షిణేవైపరీత్యం॥

తా॥ నేత్రములకు పూర్వభాగమున స్ఫురణ అయితే సమస్తదుఃఖములు నశించి మనస్సు ఆనందయోగమై యుండును, నేత్రములకు పార్శ్వములందు ధనము కలుగును, నాసికాంతమందు మృత్యువు కలుగును, నేత్రములకు అధోభాగమునందు యుద్ధమందు భంగకారణము, వామనేత్రమునందు యిట్లు కుడినేత్రమునందునైన కరిశ్యముగాను తెలిసేది.

సత్త్వాది గుణ త్రయోపరి కార్యాకార్య ప్రశ్న.

శ్లో॥ తిథి ప్రహర సంయుక్త తారకావార మిశ్రితా । అగ్నిభిస్తుహరేద్భాగం శేషం సత్త్వ రజస్తమః ॥ సిద్ధిస్తాత్కాలికే సత్త్వే రజసా తువిలంబనం । తమసా నిష్ఫలం కార్యం జ్ఞాతవ్యం సర్వదా బుధైః ॥

తా॥ తిథి యామ నక్షత్రములను కలిపి మూడింటభాగించిన శేషం ఒకటి సత్త్వగుణము శీఘ్రముగా కార్యసిద్ధి రెండు రజోగుణము కార్యవ్యవధానము, మూడు తమోగుణము కార్యభంగము.

ఛాయా ప్రశ్న.

శ్లో॥ ఆత్మచ్ఛాయా త్రిగుణితా త్రయోదశ సమన్వితా । వసుభిశ్చ హరేద్భాగం శేషం చైవ శుభాశుభం ॥ లాభశ్చైకే త్రికే సిద్ధి వృద్ధిః పంచ సప్తకే । ద్వయోర్హానిశ్చతుశ్శోకం షష్ఠాష్టే మరణం ధ్రువం॥

తా॥ పృచ్ఛకుని ఛాయను మూడింట గుణించి పదమూడు కలిపి యెనిమిదింట భాగించగా శేషము ఒకటి లాభము, మూడు సిద్ధి, అయిదు యేడు వృద్ధియు, రెండు హానియు కలుగును. నాలుగు శోకము, ఆరు యెనిమిది మరణము కలుగును. ఈప్రకారము ఛాయా ప్రశ్న తెలిసేది.

ముష్టి చింతా ప్రశ్న.

శ్లో॥ తిథిప్రహరసంయుక్తా తారకానన మిశ్రితా। నవభిస్తుహరేద్భాగం శేషాంకే వర్ణమాదిశేత్ ॥

తా॥ చేతులోనున్న వస్తువర్ణమును చెప్పేటందుకు తిథి యామ నక్షత్రములను కలిపి తొమ్మిది కలిపి తొమ్మిదింట భాగించగా శేషం ఒకటి

శ్యామవర్ణము రెండవమత్స్యవర్ణము మూడుశ్వేత కృష్ణవర్ణము నాలుగు హరితవర్ణము ఐదు బంగారువర్ణము, ఆరు మాత్స్యవర్ణము ఏడు శ్యామలవర్ణము ఎనిమిది రక్తనీలవర్ణము తొమ్మిది శ్వేతనీలకృష్ణవర్ణము ఇట్లు తెలిసేది. రాశిప్రకారప్రశ్న ప్రకారాంతరం.

మేష కర్కాటక తుల మకరములు చాలా ... వృషభ సింహ వృశ్చిక కుంభములు చాపాగ్రములు, మిథు ... మీనములు గర్భములు, వీటిరెండింటి కృష్ణకుండలిగల లగ్నమును ... ఉంచి ఆలగ్నము గర్భద్వారంబైతే కుడిహస్తమున వస్తు ప్రశ్నదని యు చాపాగ్రంబులయితే యెడమహస్తమున వస్తు ప్రశ్నదనియు నెరిగి మేషము రక్తవర్ణము, వృషభము ధవళవర్ణము, మిథునము సీతవర్ణము, కర్కాటము పాటలవర్ణము, సింహము పింగళవర్ణము, కన్య పీతవర్ణము, తుల పాండు రవర్ణము వృశ్చికం రక్తవర్ణము, ధనుస్సు శ్యామలవర్ణము మకర నీలవర్ణము కుంభకంబళవర్ణము మీనంపీతవర్ణము రవి రక్తచ్ఛాయ చంద్రుడు శ్వేతచ్ఛాయ కుజుడు పగడపుచ్ఛాయ బుధుడు పసరుచ్ఛాయ, గురుస్వర్ణచ్ఛాయ శుక్రుడు వజ్రచ్ఛాయ శనినీలచ్ఛాయ రాహుగో మేధికచ్ఛాయ కేతువైదూర్యచ్ఛాయ యీప్రకారం తెలియతగ్గది.

పాదచ్ఛాయాఘటికానిర్ణయం.

శ్లో॥ యావత్యశ్చరణప్రభాః ప్రతిదినం మేషాదిషట్సుక్రమాద్యోజ్యాఃషష్ఠైచ్చనతులాదిషట్సుజలధిత్రిద్వ్యశ్చ రామాబ్ధయః। అద్ధి కృత్యదినప్రమాణఘటికాస్సప్తాహతానాడికా। స్తావత్యః పరిపూర్వయోః స్థితగకాయత్సాప్య సంఖ్యాభిధాః॥

తా॥ తననీడ తనఅడుగులచే కొల్చి అడుగులలో మేష కన్యతుల మీనమాసములందు నాలుగును వృష సింహవృశ్చిక కుంభమాసము లందు మూడును మిథునకర్కాట ధనుర్మకరమాసములందు రెండును శేష్ట అహఃప్రమాణఘడియలరెండు భాగములుచేసి, యందొకభాగ

ముకు యేటింటగుణించి పూర్వోక్తంబగునధిక సంఖ్యలతో చేర్చిన పాద చ్ఛాయల సంఖ్యచే భాగించగా నేర్పడినన్ని గడియలపొద్దు మధ్యాహ్నమునకు యెక్కినదనియు అనంతరమైతే వున్నదనియు తెలియవలెను. వీనిలో బహురహస్యముగల ప్ర 2 కూర్పునందు చేర్చెదను

రాత్రిఘటికానిర్ణయం.

శ్లో॥ న్య[illegible] ప్రస్ఫుటీచేద్యావంతి మధ్యాహ్న భాన్యైకైక స్యాత్ నా[illegible]ద్వయమిదం చోద్ధ్వాంఘ్రియు క్రమాత్। లగ్నానామ పివట్కమేవనియతం సూర్యోదయాద్యాలయా। పూర్వాస్యాస్తమయాదిచేన్నిశితఘాలగ్నాది షట్కక్రమాత్॥

తా॥ ప్రతిదినము సూర్యుడున్న నక్షత్రము మొదలు ఉచ్ఛనక్షత్రమువరకు గణనచేసి అందు యే నక్షత్రములను మొదలువిడిచి తక్కిన నక్షత్రములను రెండేసిగడియల చొప్పునను్న సూర్యుడు తానున్న నక్షత్రము నందెన్నవపాదమందుండునో ఆపాద మొదలు తక్కినపాదములలో నొక్కొకపాదమునకు అరగడియ చొప్పునను్న గణనచేయుగా నేర్పడిన మొత్తమప్పటికి గతించిన గడియలనియు సూర్యుడున్న రాసి మొదలు సూర్యాస్తమయమువఱకు ఆఱురాసులన్నియు అస్తమయము మొదలు సూర్యోదయమువరకు ఆఱురాసులనీ తెలిసేది.

అయిమపద్యములచే హస్తమునందుండు వస్తువను వివరముగ చెప్పేది.

ముష్టి ప్రశ్న.

ఉ॥ బంగరువెండియుం దుముకభస్మము బెల్లము పేడశుష్కమున్ చంగటనున్న చిప్పయును చారుప్రవాళముగోరు రాగియున్ గంగయు రాసిచర్మమును గడ్డలురత్నము యీబజారులో పొంగుచునున్న వస్తువ నబద్ధములాడక పల్కుచుండుమూ॥

ఉ॥ పత్తియు పేడయున్ కసవురాగి ప్రవాళము వెండిచిప్పయున్ హాత్తుగ కర్పూరంబవల ఆకుయుగడ్డయు గోరు ధాన్యమున్ యిత్తడిచర్మమున్న

ముఖ ౹యుత్తరదిలో హోముపుష్పబస్మముస్ హస్తము కానుక్కు యొది
యస్కృతమాడక భక్కుచుండుము॥

ఉ॥ రాగియులో హోమున్ దానము కవంతము పత్తియు గడ్డయు వెం
ట్రుకల్ బాగుగ వెండిప కప్పూరము ఫలమును అనుమ కాల్చుకొలన్ దోగ్ర
గనీస్లుచర్మముడు దఢ్యము చిప్పయు మృత్తికావిగానేకల వస్తుపంచినను
హెచ్చరమున స్మృతమాడకుండుము॥

చ॥ కనకమ్మునక్కయున్ యమునకట్టియు ... సుపక్క
మున్ రక్తికలపుష్పచర్మమున్ను రాగియులో హము నెయ్యి వెంట్రుకల్
మిళిమిగకర్పూరంబవల మేకవిని బెల్లముచిప్పజీవమున్ పొసగుచునుష్టవ
ర్యనబద్ధములాడక భక్కుచుండుము॥

చ॥ యముకయుప్రస్థధాన్యమును యేప్పడపుష్పకము నెయ్యి వెంట్రు
కల్ క్రమముగ వెండిచిప్పయును కర్పూరమున్ పొగడింపు బూడిదెన్
నీనలహిం బెల్ల రత్నమును పుష్పానుపత్తియుమున్ను రాయిని నీమమున దప్ప
కుండ మదినిందులనున్న నెరవేరు ... ము॥

ఇందు కుగుర్తులు.

సీ॥ బాపురాకయును సూత్రంయేకోత్తరవృద్ధి,
బంగారు అన్నము పరగికఖంబులు ఫలములు జలపులు పత్ర
ములు గడ్డలు జీవంబు కాష్టంబు తృణములు గోమయంబును పక్క
పుర్తు రాగి లోహంబు చర్మంబు లవణంబు శిలయును ధాన్యము ప్ర
వాళంబు ధరరత్నములెన్ను ముత్యకార్పాసంబును మంచిరజితంబు ఘృ
తమును గళవఘుడు గుర్తు పుష్ప భస్మ లోమ హస్తిబాగుకర్పూర రమ్య
ముగ నేర్పరించితిన్

యీ ప్రకారము గణితము చూచుకునేది [౧-౨-౩-౪-౫
[౧-౨-౪-౮-౧౬



వాక్యప్రశ్నసారము.

మొదలుచెప్పిన అయిదుపద్యములలోను లేసినవస్తువ యీ అయిదు పద్యములలోనుండును.

పునఃఅయిదుపద్యములచే హస్తగతవస్తుప్రశ్న

ఉ॥ కుంకుమ ఫేనగంధముచు కాచుక లక్కయు పట్టుసూదియున్ పెంకుయుపుత్రె[illegible] పసుపునుచక్కెర బహుతరంబుగాబంకయు సున్నమిత్తి[illegible] యీపదారులో బొంకమిలేక చెప్పుడిక పట్టినవ స్తు[illegible]గియున్ననూ॥

ఉ॥ నారయుసత్తుకాకితము సౌషధగంధముపట్టుసహితమున్। చూర్ణముజాజబంకయును చక్కెరసున్నము విత్తళాదిగా పుండ్రముగాజుయున్ యినుము పేనయు నెల్లనుయీపదారు నిర్ణయమైనవస్తువయుమే దినబద్ధములాడకుబల్కుచుండుమా॥

ఉ॥ యాలకజాజకాయలును యిత్తళియినుముసత్తుసున్నమున్ నైలముపట్టుసూదియును తగరముకంచును కాకితంబునున్ బలపము పెంకునుచక్కెరయుగాగుగివిత్తులు యీపదారులోనున్న గతవస్తువుండినసబద్ధములాడక బల్కుచుండుమా॥

చ। ఇనుమునుసత్తుబంకయును యేలకుతగరము నెల్లి గంధమున్ మైనములక్కపెంకులును మంచిదిపట్టుపసుపుసున్నమున్ చూర్ణ లవంగమన్నుయును చూడగబల్పము యీపదారులో మెలగుచునున్న వస్తువయునేర్పడయున్న దెరుంగబల్కుమా॥

ఉ॥ బంకయులక్కనారయును పట్టును కాటుక సత్తుసూదియును పెంకునుజాజియాలకులు పుండ్రముచూర్ణము చక్కెరాదిగాయుంకలవంగ కంచుజరియున్నదిచూడు యీపదారులోబొంకము లేక చెప్పుడికపట్టిన వస్తువపట్టియున్నదా॥

సీ॥ కుంకుమంబునుగాజుకొమరప్ప పేనయు విత్తులు తైలంబు విశదముగను కాకితమువిత్తళికముకొంటిమైనంబు పసుపునౌషధగంధ ఫరగు

కర్ణ ప్రశ్న సారము

ముంగడు నగరంబు బలపంబు తగినట్టియునుమును సున్నంబు పసియును మూడకాటుకవార్తయు కాంతిచేప్రంద్రబు కించి సున్నపియు గాజుగలిగి యుంపుచక్కెరలవంగ బహువిధలక్కసూద చాపు గుమ్మడాలకు సూటిగాను పెంకుసత్తునుపట్టునుపేర్మితోడన్.

ఇది కేరళాంతర్గతముగాన గురు ... ములు తెలిసి కొనవలెను.


ఫలపుష్పముల ప్రశ్న.

కదళీఫలం	౯	మల్లికాపుష్పం	౧౧	రాజసభాయాం చమత్కార
జంబూఫలం	౮	మాలతీపుష్పం	౧౨	ప్రదర్శనార్థం మనోభీష్ట పుష్పఫ
ద్రాక్షాఫలం	౬	జాజీపుష్పం	౧౩	లజ్ఞానాంకపిన్యాసః క్రియతే॥ సక
ఖర్జురఫలం	౪	మందార పు॥	౧౪	లజనానాం స్త్రీపురుష సహో
రసాలఫలం	౫	పున్నాగ పు॥	౧౫	దరసంఖ్యా పరిజ్ఞానో పాయోన
నారికేళఫలం	౩	కరవీర పు॥	౧౬	మోరాజ్ఞేన నిశ్చయతే॥ మాతా
కంటకఫలం	౨	నంద్యావర్తపు॥	౧౭	పితా సుహృద్యుక్తో ద్విగుణో రూప
జంబీరఫలం	౧	పాటలీ పు॥	౧౮	సంయుత। పంచఘ్నా వనితా

యుక్తో దశఘ్నామృత బాలకైః॥

వర్షప్రశ్న.

శ్లో॥ తిథింవారంచనక్షత్రం లగ్నంవహ్నిహిమిశ్రితం పంచభిస్తుహరేద్భాగం శేషేవినిర్దిశేత్॥ ఫలంతు॥ పృథివ్యాంతుస్థిరంజ్ఞేయమప్పుస్వల్పమ్ముసలభ్యతే। తేజసివృష్టిరగ్నేయవాయౌ వర్షంవినిర్దిశేదితి॥



[illegible] శ్రీ

అ సుఖప్రాప్తిః
ఆ సర్వ [illegible] ప్తిః
ఇ శో [illegible]
ఈ [illegible] సుఖ [illegible] నాశః
ఉ ద్రవ్యలాభః కార్య [illegible]
ఊ సంతాప [illegible]
ఋ స్త్రీలాభ [illegible]
ౠ సువర్ణ [illegible] ప్తిః
ఌ వ్యా [illegible] మిత్ర [illegible]
ౡ మిత్రలాభః ఆనందః
ఎ వ్యాధి కార్యహానిః
ఏ సర్వత్ర సుఖప్రాప్తి
ఐ బంధు [illegible] విరోధః [illegible]
ఒ దుఃఖశోకనాశః కార్యసిద్ధిః
ఓ కార్యనాశ [illegible]
ఔ దుఃఖశోకః
అః పశుభయం భవిష్యతి
క రాజ్యమానలాభః
ఖ ధనక్షయ [illegible] రోగవృద్ధి
గ కార్యసిద్ధిః మిత్రప్రీతిః
ఘ కార్యసిద్ధి [illegible]
ఙ కార్యనాశః క్లేశః
చ రాజమానవృద్ధిః
ఛ కార్యసిద్ధిః
జ హానిః కార్యనాశః
ఝ పశులాభః

ఞ
ట లాభః
ఠ సర్వసిద్ధిర్భవతి
డ శోకవృద్ధిః
ఢ వ్యర్థవ్యాధిసంతాపః
ణ సకలవిద్యాద్రవ్యలాభః
త జలాయులాభః
థ కార్య [illegible] రోగః
ద ధనలాభః సుఖప్రాప్తిః
ధ ధనప్రాప్తి సుఖప్రాప్తిః
న లాభః [illegible] ప్రాప్తిః
ప ధనవ్యయః కష్టం
ఫ ధనలాభః
బ ధననాశః శోకః
భ సుఖపుత్రలాభః
మ కీర్తినాశః
య ధనధాన్యప్రాప్తిః
ర విరోధహానిః
ల ధనాగమరోగప్రాప్తిః
వ ధనతుష్టియోరిష్టం
శ అర్థాగమః
ష చింతా కార్యనాశః
స ధాన్యాగమధనప్రాప్తిః
హ ధనప్రాప్తిః
క్ష సర్వసిద్ధిలాభః
ం ఫలాభావః

[illegible] గ్రంథశ్చాయం సమాప్తః

